ప్రభాత
# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 12 అక్టోబర్ 2025

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**పెండ్లిమర్రి, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
పెండ్లిమర్రి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు గల ప్రాథమిక హక్కులు, విద్య, పోషకాహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, మరియు బాల్య వివాహ నిషేధ చట్టం, సైబర్ సెక్యూరిటీ చైల్డ్ హెల్ప్‌లైన్ 1098పై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు అమ్మాయి ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు, కేజీబీవీ అధ్యాపకులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ మద్యం కేసులో జయచంద్రారెడ్డి డ్రైవర్‌కు రిమాండ్.

**తంబళ్లపల్లె అక్టోబర్ 11 ప్రభాతవార్త :**
ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితుడుగా మాజీ తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి కారు డ్రైవర్ అశ్రఫ్ కు తంబళ్లపల్లి తాసిల్దార్ శ్రీనివాసులు ఈనెల 17వ తేదీ వరకు రిమాండ్ కు ఆదేశించారు. శనివారం మొలకలచెరువు ఎక్సైజ్ పోలీసులు అశ్రఫ్ ను ఎ21 గా కేసు నమోదు చేసి తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ అమరసింహారాజు వైద్య చికిత్సలు నిర్వహించిన అనంతరం తంబళ్లపల్లి తాసిల్దార్ శ్రీనివాసులు ముందు హాజరు పరిచారు. ఆయన అశ్రఫ్ కు ఈనెల 17వ తేదీ వరకు రిమాండ్ కు ఆదేశించారు. అనంతరం అశ్రఫ్ ను ఎక్సైజ్ పోలీసులు రిమాండ్ నిమిత్తం మదనపల్లి సబ్ జైలుకు తరలించారు.



# లిక్కర్ కేసులో జయచంద్రారెడ్డి కోసం గాలింపు

### డ్రైవర్ అష్రఫ్ అరెస్టు రిమాండుకు తరలింపు... తంబళ్లపల్లెలో బెల్టుషాపులపై కొనసాగుతున్న తనిఖీలు

**మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**
ములకలచెరువు నకిలీ మద్యం తయారీ కేసులో తంబళ్ళపల్లె నియోజకవర్గ టిడిపి మాజీ ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి, అతని భావమరిది మంత్రి గిరిధర్‌రెడ్డిలపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. వీరి కోసం ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి బెంగుళూరు, ప్రధాన ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇప్పటికే రెండు రోజుల క్రితం నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన నిందితునిగా ఉన్న జనార్ధన్‌రావును విజయవాడలోని గన్నవరం ఏయిర్‌పోర్టులో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇతనని రహస్య ప్రాంతానికి తరలించి ఎక్సైజ్ పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. కల్తీ మద్యం తయారీ కేసులో ఏ-21 నిందితునిగా ఉన్న జయచంద్రారెడ్డి కారు డ్రైవర్ అష్రఫ్‌ను శనివారం ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి తొలుత తంబళ్ళపల్లె ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్సలు నిర్వహించి తహశీల్దార్ ఎదుట హాజరుపరచగా ఈనెల 17వరకు రిమాండ్ విధించినట్లు పోలీసులు వెల్లడించారు. కల్తీమద్యం కేసులో నిందితులుగా మరి కొందరి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈకేసులో ప్రధాన కారకులుగా ఉంటున్నజయచంద్రారెడ్డి, అతని భావమరిది గిరిధర్‌రెడ్డిలను త్వరలో అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు పోలీస్ వర్గాల ద్వారా తెలిసింది. వీరిద్దరిని అరెస్టు చేసి విచారిస్తే నకిలీ మద్యం తయారీకి సంబంధించి వీరికి సహకరించిన కీలకమైన వ్యక్తుల పేర్లు వెల్లడికానున్నాయి. ఈ కేసుకు సంబంధించి ఎక్సైజ్ సిఐ హిమబిందురెడ్డిని కూడా ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. వారం రోజుల నుంచి తంబళ్ళపల్లె నియోజకవర్గంలో వైన్‌షాపులు, బెల్టుషాపుల తనిఖీలు ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా చేపడుతున్నారు. ములకలచెరువు నకిలీ మద్యం కర్నాటక సరిహద్దు ప్రాంతాలతో పాటు అనంతపురం, అన్నమయ్యజిల్లా, చిత్తూరుజిల్లాలోని పలు ప్రాంతాలకు తరలించినట్లు తెలుస్తొంది. ఎక్సైజ్ పోలీసులు ప్రతి వైన్‌షాపును, గ్రామాల్లోని బెల్టుషాపులను క్షుణ్ణంగా పరిశీలిస్తే ఇంకా నకిలీ మద్యం బయటపడే అవకాశం ఉందని పలువురుచెబుతున్నారు. రాష్ట్రంలోనే సంచలనంగా మారిన ములకలచెరువు నకిలీ మద్యం తయారీ కేసుకు సంబంధించి రోజుకొక్క మలుపు తిరుగుతోంది. ఈ కేసులో దోషులను శిక్షించాలంటే సిబిఐ ద్వారా విచారణ చేపట్టాలని రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి సైతం కేంద్ర హోంశాఖామంత్రి అమీత్‌షాకు లేఖరావడం జరిగింది. నియోజకవర్గంలో నకిలీ మద్యంపైనే ఎక్కడ చూసినా ప్రజలు చర్చించుకోవడం జరుగుతోంది.


జయచంద్రారెడ్డి, గిరిధర్‌రెడ్డి పాతచిత్రం


డ్రైవర్ అష్రఫ్

## భూ ఆక్రమణలకు అడ్డుకట్ట వేస్తున్న తహసిల్దార్

### యల్లాయిపల్లి గుట్టలో ఆక్రమణలకు అడ్డుకట్ట...



**ఓబులవారిపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త**
మండలంలో రోజురోజుకు సెలవు దినాలు వస్తే చాలు ఆక్రములకు. అడ్డు అదుపు లేకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. శనివారం ఓబులవారిపల్లి మండలం పెద్దవరంపాడు రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 2758. 2759 నెంబర్లలో ఉన్న భూమిలో కొందరు గతంలో మాకు ఆన్లైన్లో ఉన్నాయంటూ కోర్టులో ఉన్న ఈ భూమి ని చదివి చేసేందుకు యంత్రాలతో ప్రయత్నించగా వెంటనే తాసిల్దార్‌కు విషయం తెలియడంతో వీఆర్వో మనోహర్‌ను వీఆర్‌ఏ నరసింహను పంపించి యంత్రాలతో పనులు జరగకుండా ఆపించి వేశారు. వెంటనే సమస్య ఏదైనా స్పందించి ఎక్కడ బువా క్రమంలో జరగకుండా అడ్డుకట్ట వేస్తున్నారని అటు ప్రజలు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు కొన్నిచోట్ల అడపాదరపు దువా క్రమంలో జరుగుతున్నప్పటికీ వాటిని తీవ్రంగా అడ్డుకుంటూ ఆక్రమిదారులపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది ఏది ఏమైనా ఎల్లాయపల్లి గుట్టలో ఉన్న గుట్టు అర్థం కాక పలువురు రాజకీయ నాయకులు కూడా తలబాదుకుంటున్నట్లు తెలుస్తోంది ఏది ఏమైనా భూయాత్రలు జరగకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు అంతకాకుండా మండల స్థాయి రెవెన్యూ అధికారులు ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి వాటికి పరిష్కారం మార్గాలు చూపుతూ ప్రభుత్వ భూములు ఆక్రమంలో గురి కాకుండా చర్యలు తీసుకుంటున్నారని పలువురు అంటున్నారు.

## నామినేటెడ్ పదవులకు న్యాయం చేయాలి

### అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు


జగన్మోహన్‌రాజ్‌ను సన్మానిస్తున్న సిద్ధవటం, సుండుపల్లె నేతలు

**రాజంపేట,అక్టోబర్ 11 ప్రభాతవార్త**
రాజంపేట నియోజకవర్గం లో నామినేట్ పదవులు పొందిన నాయకులు ఆ పదవులకు న్యాయం చేసేలా ప్రజలకు సేవలు అందించేలా పని చేయాలని పార్టీ అసెంబ్లీ ఇన్ చెమటి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. పార్టీ ద్వారా పదవులు లభించడం అదృష్టమని, పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన వారిని గుర్తించి అధిష్టానం ఈ పదవులను ఇస్తుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని కోరారు. శనివారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయములో సిద్ధవటం మండల సింగల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు, శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ , సుండుపల్లి సింగల్ విండో చైర్మన్ బెల్లాల రమణయ్య లు డైరెక్టర్లు జగన్మోహన్ రాజు ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. తమకు ఈ పదవులు రావడానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జి జగన్మోహన్ రాజుకి,టిడిపి అధిష్టానం కు కృతజ్ఞతలు తెలియజేశారు.టిడిపి లో కష్టపడ్డ నాయకులను గుర్తించి పదవులు అందించడం చాలా ఆనందంగా ఉందని,మంచిగా పని చేసి పార్టీ కి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అలాగే పార్టీ నీ బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటూ నిరంతరం పార్టీ కోసం పని చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారం మోహన్ రెడ్డి, సుండుపల్లి టిడిపి మండల అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప, రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి కుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, ప్రసాద్ రాజు, మండల బీసీ నాయకులు పుత్తబాబు, వీరనాల రామచంద్ర,మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, పాలకొండయ్య యాదవ్, రమణ యాదవ్, రమణ, హరి ప్రసాదు, మురళి, తదితరులు పాల్గొన్నారు

## అసత్య ఆరోపణలు మానండి

### రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి అక్టోబర్ 11 ప్రభాతవార్త**
మండల పరిధిలోని శిబ్యాల గ్రామానికి చెందిన కొంతమంది వైసీపీ నాయకులు పనిగట్టుకొని నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం అయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఎటువంటి అన్యాయం చేయదన్నారు.శిబ్యాల గ్రామానికి సంబంధంలేని సంబేపల్లి మండలంలోని రైతులకు ఏర్పాటు చేస్తున్న కరెంటు ట్రాన్స్ఫర్ ఏర్పాటు విషయంలో నాపై కొందరు వైసిపి పార్టీకి చెందినవారు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వం రైతులకు ఎటువంటి అన్యాయం చేయదని, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రైతులకు న్యాయం చేసే నాయకుడన్నారు.అధికారులకు వైసిపి పార్టీ నాయకులు ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి,వంక పరంబోగు స్థలంలో ఏర్పాటు చేయడం మంచిది కాదని, విచారించి ఏర్పాటు చేయమని చెప్పడం జరిగిందన్నారు.అయితే దానిని కొందరు వైసిపి పార్టీ చెందిన వారు రాద్ధాంతం చేస్తున్నారని,పనికట్టుకుని నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

## నీటి వృధాను అరికట్టండి



**దువ్వూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**
దువ్వూరుకు సమీపం లోని పాత దువ్వూరులో వెలసి ఉన్న శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం వద్ద ఉన్న బోరు నుండి మండలంలోని పెద్ద జొ న్నవరం గ్రామానికి నీటి సరఫరా అవుతూ ఉంటుంది. అందులో భాగంగా గత నెల రోజులుగా కోదండ రామ స్వామి దేవాలయం వద్ద ఉన్న పైప్ లైన్ లీకేజి కావడంతో ఎక్కువగా వృధాగా నీరు పోతుంది. దీంతో పెద్ద జొన్నవరం గ్రామంలో సక్రమంగా నీరు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. రొండు గంటల్లో నిండే ట్యాంక్ 5, 6 గంటలు పడుతుందని పేర్కొన్నారు. అలాగే దేవాలయం ప్రాంగణంలో ఉన్న బోరు ద్వారా నీరు వృ ధా కావడంతో దేవాలయం వద్ద బురదగా ఉందని అలాగే అపరిశుభ్రత కనబ డుతుంది. అందువల్ల అర్ డబ్ల్యూ ఎస్ అధికారులు వెంటనే స్పందించి నీటి వృధాను అరికట్టాలని కోరుతున్నారు.



### దిగుబడి ఉన్నా

## ధర లేని మొక్కజొన్న

**దువ్వూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలో వివిధ గ్రామాల్లో సుమారు 2500ఎకరాల్లో కమర్షియల్ మొక్కజొన్నను ఈ ఏడాది సాగు చేశారు. ప్రస్తుతం దిగుబడి ఉన్న గిట్టుబాటు ధర లేకపోవడంతో మొక్కజొన్న రైతులు నష్టపోతున్నారు. వివరాల్లోకి వెళితే...దువ్వూరు, గుడిపాడు, నీలాపురం, మదిరేపల్లె, మూడిళ్లపల్లె తదితర గ్రామాల్లో సుమారు 2500 ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశారు. ఈసారి వాతావరణం అనుకూలించడంతో ఎకరాకు దిగుబడి 25 క్వింటాళ్ల మేరకు వస్తుందని రైతులు తెలిపారు. రైతులు వేసే సమయంలో క్వింటా ధర 2600 ఉండగా ప్రస్తుతం 1850 రూపాయలు కొనుగోలు చేస్తున్నారు. 100 కేజీలుగా నిర్ణయించి రైతుల క్వింటాకు 1850 రూపాయలు చెల్లిస్తున్నారు. అలాగే మొక్కజొన్న గింజలలో తేమ శాతం ఎక్కువగా ఉందని 100కు 104 కేజీలు తీసుకుంటూ వ్యాపారస్తులు నిలువు దోపిడీ చేస్తున్నారు. దిగుబడి ఉన్న ధర లేకపోవడంతో రైతులు నష్టపోతున్నామని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో మొక్కజొన్న పంటను మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నారని ఆ విధంగా దువ్వూరు మండలంలో కూడా ప్రభుత్వం చొరవ తీసుకొని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి కొనుగోలు చేస్తే ప్రయోజనం కలుగుతుందని రైతులు తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు సీజ్

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో నివాసం ఉంటున్న నూర్జహాన్, ఆమె కుమారుడు షరీఫ్‌లు తమ ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు సీజ్ చేసినట్లు 2వ పట్టణ సీఐ తెలిపారు. అక్రమంగా లైసెన్సులు లేకుండా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచుకోవడం, తయారు చేయడం నేరమని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్సై ధనుంజయుడు, సిబ్బంది పాల్గొన్నారు.







## వైస్సార్సీపీస్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజగోపాల్ రెడ్డిని కలిసిన పలువురు వైసిపి నాయకులు

**బద్వేల్ అర్బన్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :**
వైయస్సార్ సిపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గా ని యమితులైన బద్వేల్ మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డిని శనివారం సాయంత్రం 17,వ వార్డు కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ,32, వార్డ్ కౌన్సిలర్ బండి చెన్నయ్య తో పాటు పలువు రు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి వారికి అభినంద నలు తెలిపారు, అనంతరం కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ, బండి చెన్నయ్య మాట్లాడుతూ బ ద్వేల్ మున్సిపల్ చైర్మన్గా వాకమల రాజగోపాల్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 130 కోట్లు ప్ర త్యేక నిధులు తెప్పించి మున్సిపాలిటీలో అనేక ఏరియాలలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టి మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అలాగే మున్సిపాలిటీ భవనం లేక అనేక సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నటువంటి తరుణంలో ఎమ్మెల్సీ డి,సి గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే సుధ సహకారంతో మున్సిపాలిటీ నూతన భవనా న్ని కూడా నిర్మాణం చేసి మున్సిపాలిటీల ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వారి సేవలను గుర్తించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రె డ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా వారిని నియమించడం సంతోషకరమన్నారు, భవిష్యత్తులో ఇటువంటి పదవులు వారు మరెన్నో అలంకరించా లని వారి సేవలను వారు కొనియాడారు,ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు రామ్ కుమార్, నరసిం హులు, పవన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.





## వాహన ప్రమాదంలో కండక్టర్ కు గాయాలు

ఒంటిమిట్ట అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఒంటిమిట్ట కడప చెన్నై ప్రధాన రహదారిలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం సమీపాన శనివారం రోడ్డు ప్రమాదం సంభవించింది. రాబడిన వివరాల్లోకి వెళితే పులివెందుల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పులివెందుల నుంచి తిరుపతికి వెళుతుండగా ఒంటిమిట్ట వీరాంజనేయ స్వామి ఆలయం పరిసరాలకు వచ్చేసరికి దురదృష్టవశాత్తు పక్కనే ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన నేపథ్యంలో కండక్టర్ యంగముని గాయపడ్డాడు. ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సురక్షితంగా బయటపడ్డారు. అదృష్టం కొద్దీ పెద్ద ప్రమాదమే తప్పిందని ప్రయాణికులు తెలిపారు. సమాచారం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించి గాయాలతో బాధపడుతున్న భాదితున్ని మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అనాధ బాలికలకు ఆర్థిక సాయం

పెద్దమండెం అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలోని తల్లి దండ్రులు లేని అనాధ పిల్లలకు డాక్టర్ మున్న రిటైర్డ్ టీచర్ రాజశేఖర్లో ఆర్థిక సాయం, ఉచితంగా దుస్తులను అందించినట్లు పోర్ట్ సమస్త కోఆర్డినేటర్ ఆవుల నర్సింహులు తెలిపారు శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని కస్తూరిబా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాణి కుమారి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా పిల్లలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాల పిల్లలు వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్టు సమస్త సిబ్బంది రెడ్డమ్మ అనిత భువనేశ్వరి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## భూ అక్రమాలపై తండ్రి కొడుకులపై కేసు నమోదు

సిద్ధవటం అక్టోబర్ 11 ప్రభాతవార్త



పోలీస్ పటాలయం స్థలం అన్యాక్రాంతం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మండల ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు మండలంలోని బాకరాపేట సమీపాన ఉన్న 11వ పోలీస్ పటాలయం స్థలం పెద్దపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 589 లో ఖాళీగా ఉన్న కొంత భూమిని భాకరాపేట గ్రామానికి చెందిన మురళి, హరీష్ అనే తండ్రి కొడుకులు అన్యాక్రాంతం చేసినట్లు నిర్ధారణ కావడంతో పోలీస్ బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మోలాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారంకేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని మండల ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఒకరి స్థలం మరొకరు కబ్జాకు పాల్పడితే కఠినమైన చేవెళ్లప్పోని ఆయన హెచ్చరించారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి రైతు ఈకేవైసీ తప్పనిసరి

రామసముద్రం అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని రైతులు జాతీయ ఉపాధి హామీ పథకం కార్డ్ కలిగిన ప్రతి రైతు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏపీడి శ్రీనివాసులు ఏపీఓ మాధవి ఆదేశించారు. రామసముద్రం మండల అరికెల గ్రామ పంచాయతీలోని సచివాలయం కేంద్రంలో ఈ కే వైసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరు మాట్లాడుతూ మండలంలోని ఉపాధిహామీ పథకం కార్డు కలిగిన ప్రతి రైతు పంచాయతీ సచివాలయంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా ఈకేవైసీని పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఏపీడి శ్రీనివాసులు, ఏపీఓ మాధవి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గెవితిమ్మరాయ స్వామి వారికి ప్రత్యేకపూజలు

రామసముద్రం అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలిసిన గవితిమ్మరాయ స్వామి ఆలయం లో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఉదయం ఆలయ శుద్ధిచేసి పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారి మ్రోగిన గెవితిమ్మరాయస్వామి ఆలయం. అలాగే మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో ఉన్న శనేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన పూజారి నాగార్జున భక్తులకు స్వామివారిని దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మదనపల్లెలో జిల్లా ఏర్పాట్లుకు స్థలాలు చదును

మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :



జేసిబితో చదును చేస్తున్న దృశ్యం

మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేయాలంటూ గత కొన్నాళ్ళుగా పలువురు డిమాండ్లు చేస్తున్న నేపథ్యంలో పట్టణంలో నూతన భవన నిర్మాణాలకు సంబంధించి అధికారులు జేసిబిలతో స్థలాలను చదును చేస్తున్నారు. ముఖ్యంగా మదనపల్లెలో నూతన ఎస్పి క్యాంపు కార్యాలయానికి సంబంధించి, డిఎస్పి కార్యాలయ భవన నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. డిఎస్పి మహేంద్ర ఆదేశాలతో తాలూకా పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని వన్‌టౌన్ సిఐ మహమ్మద్‌రఫి పర్యవేక్షణలో ఎస్ఐలు జేసిబి నిర్వాహకులతో స్థలాన్ని చదును చేపట్టారు. రెండు రోజుల్లో నూతన జిల్లా ఎస్పి భవన నిర్మాణాలకు భూమిపూజ చేపట్టనున్నట్లు తెలుస్తొంది. త్వరలోనే నిర్మాణ కార్యాక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మదనపల్లెలో ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా భవనాలు నిర్మించాలంటే విశాలమైన స్థలాలు ఉండడం విశేషం. ప్రభుత్వం మదనపల్లెను జిల్లాగా ప్రకటిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

## మున్సిపల్ వైస్ ఛైర్మెన్‌చే వార్డుల్లో నాటిన మొక్కలు

మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :



మొక్కలు నాటుతున్న దృశ్యం

మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి ఆద్వర్యంలో శనివారం ఎన్‌విఆర్ లేవుట్‌లోని 12వ వార్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కల సంరక్షణకోసం వార్డు ప్రజలు కృషి చేయాలన్నారు. మొక్కలు పెరిగితే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునన్నారు. పర్యావరణ సంరక్షణ దృష్యా భావితరాలకు ఆక్సిజన్ అందించాలన్న సదుద్దేశంతోనే మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ రాజేష్, మైనార్టీ నాయకులు రహంతుల్లా, మాజీ కౌన్సిలర్ బాలగంగాదర్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు, సెక్రెటరీలు రామచంద్రారెడ్డి, రెడ్డప్పరెడ్డి, ఎల్ఐసి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యరాలు

పట్టణ సమీపంలోని కోళ్ళబైలు గ్రామ పంచాయితీ అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో శనివారం దివ్యాంగులు, వృద్దుల మధ్య ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాధిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మానసిక ఆరోగ్యం ఎంతో అవసరమని ప్రస్తుతం మారుతున్న కాలంతో మానసిక రోగులు గణనీయంగా పెరుగుతున్నారన్నారు. ఒంటరితనం, డిఫెర్షన్ బారిన పడి అమూల్యమైన ప్రాణాలను చేతులారా తీసుకొంటున్నారన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ లీనాకుమారి మాట్లాడుతూ మానసిక రోగులు ఆత్మసైర్యంతో ఉండాలన్నారు. వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి మెడిటేషన్ లాంటి మానసిక ప్రశాంతత కోసం కొన్ని సాధనలు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్‌వర్కర్ గీత, వార్డెన్ స్వీటి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## పీలేరు పరిసరాల్లో "ఎంత చిత్రం కథ" చిత్ర నిర్మాణం

పీలేరు అక్టోబర్ 11 ప్రభాతవార్త:



ఎంత చిత్రం కథ సన్నివేశం

పీలేరు పరిసరాల్లో "ఎంత చిత్రం కథ" చిత్ర నిర్మాణం చేపట్టారు. గత మూడు రోజులుగా సదుం మండలం, ఊటుపల్లి సమీపంలోని మల్లేశ్వర స్వామి ఆలయం పరిసరాల్లో చిత్ర నిర్మాణం జరుగుతోంది. ఎంఎన్ నాని అందించిన కథ ఆధారంగా ఎమ్ఎమ్ స్టూడియోస్, ఎస్పీడీ నిర్మాణంలో కిరణ్, సూర్య, జగదీశ్ నిర్మాతలుగా, రాకేష్ దర్శకత్వం సినిమా రూపొందుతోంది. ఈ చిత్రం మొదటి షెడ్యూల్ నిర్మాణం కడప పరిసరాల్లో విజయవంతంగా పూర్తి చేసుకుంది. రెండో షెడ్యూల్లోని కొన్ని కీలక సన్నివేశాలతో పాటు మరికొంత టాకీ పార్ట్ ను పీలేరు పరిసరాల్లో నిర్మిస్తున్నారు. కర్మ సిద్ధాంతం కథాంశంగా తయారవుతున్న ఈ సినిమాలో కథానాయకులుగా జగదీష్, సూర్య, కథానాయకిగా మోనిక, ప్రతి నాయకుడి పాత్రలో హరీష్ నటిస్తున్నారు. అలాగే పీలేరు కు చెందిన ఖిఆల్ ది బెస్ట్‌ఖి ఖాదర్, తరిగొండ రాధాకృష్ణ, విజయ్ కుమార్, బాబ్జాన్, తదితరులు కూడా నటిస్తున్నారు. "ఎంత చిత్రం కథ" సినిమాకు కెమెరామెన్ గా సంజయ్ జూమ్ ఇన్ నాని, స్టంట్ మాస్టర్లుగా తుఫాన్, సురేష్, సుహేల్ వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా నగేష్ సంగీతం సమకూరుస్తున్నారు.

## పాడి రైతులు అప్రమత్తంగా ఉండండి

తంబళ్లపల్లె అక్టోబర్ 11 ప్రభాతవార్త ః



మండలంలోని పాడి రైతులు పశువులకు సోకే అంటు వ్యాధుల నివారణకు సకాలంలో వైద్యం చేయించుకోవాలని మండల పశువైద్యాధికారి విక్రంరెడ్డి సూచించారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కోసువారిపల్లి పంచాయతీ సి.కే దయ్యాలవారిపల్లి లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని 77 పశువులకు గాలికుంటు టీకాలు, బూటాక్స్ పిచికారి, 27 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 32 పెయ్య దూడలకు నట్టల నివారణ మందులు తాపించడం జరిగింది. డాక్టర్ విక్రమ్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ జీవనాధారమైన పాడి పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వ్యాధుల పట్ల పశువైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని రైతులు సహకరించాలన్నారు. పాడి రైతులకు ప్రభుత్వ పథకాల గురించి వివరించి సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ ఉచిత పశువైద్య శిబిరంలో అంబులెన్స్ వెటర్నరీ డాక్టర్ ఇందు, కోసువారిపల్లి జే.వి.ఓ శ్రీనాథ్, పశు వైద్య సిబ్బంది పూర్ణిమ, జనార్ధన్, శివ నాయక్, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించాలి : కౌన్సిలర్

పొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 11 ప్రభాత వార్త :



ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులోని పోలూరు వెంకటలక్ష్మి నివసిస్తున్న మట్టిమిద్దే గత రెండు రోజుల క్రిందట కురిసినటువంటి వర్షానికి కూలిపోయిందని సమయానికి లక్ష్మీదేవి అక్కడ లేకపోవడంతో ప్రమాదం తప్పినది కావున ప్రభుత్వం వీరికి జరిగిన నష్టాన్ని పరిశీలించి న్యాయం చేయవలసిందిగా స్థానిక 33 వ వార్డు కౌన్సిలర్ గాజుల శివ జ్యోతి ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆమెకు నిలువ నీడ లేని దయనీయ పరిస్థితని, ఇల్లు నిర్మించడానికి 5 లక్షలు అవుతుందని ప్రభుత్వం తక్షణం స్పందించి 5లక్షలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

## నిరసన ధర్నా విజయవంతం చేయండి

పీలేరు అక్టోబర్ 11, ప్రభాతవార్త:

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని నిరసిస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా ఇన్చార్జి కోట దానియల్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోట దానియేలు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగటాని నిరసిస్తూ మందకృష్ణ మా దిగ ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టర్ కా ర్యాలయం నందు జరిగే నిరసన కార్యక్రమానికి అన్నమయ్య జిల్లాలోని ఎం ఆర్పిఎస్ ఎంఎస్పి విహెచ్ పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు ప్రజా స్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు మంద చంద్రయ్య, వెలుగు రమేష్, ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గండికోట వెంకటేష్, కో ఇన్చార్జ్ ముల్లంగి రెడ్డప్ప, వెంకటరమణ, పీలేరు మండలం అధ్యక్షులు గండికోట రెడ్డి కుమార్, ఎంఎస్పి పీలేరు మండలం అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు జానీ, యూత్ ప్రెసిడెంట్ చరణ్ కుమార్, కలికిరి మండలం ఇన్చార్జి అంజి, పీలేరు మండలం యువ నాయకులు నరసింహ, అన్నవరం, పాల్గొన్నారు.



## ఊరేగింపు సభకు వినతి



పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 11ప్రభాతవార్త:

పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులుని మర్యాద పూర్వ కంగా కలిసి, ఈ నెల 16న గురు వారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సి ఎస్ఐ నంద్యాల అధ్యక్ష మండలపు బిషప్ డి. రైట్ రెవరెండ్ కామనూరి సంతోష్ ప్రసన్న రావు ఊరేగింపు పాత బస్టాండ్ నుండి ఎస్పీజీ, పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు పట్టణ దే వాలయం వరకు నిర్వహించదలచి యున్నామని శనివారం డీనరీ చైర్మన్ రెవ రెండ్ మద్దెల ఆనంద్ కుమార్ బాబు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్ర మానికి అవసరమైన పర్మిషన్, పోలీస్ బందోబస్తే ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్ బాబు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి

బద్వేలు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని గోపవరం మండలంలో స్థాపించిన సెంచరీ ప్లై వుడ్ పరిశ్రమలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని అక్కడ పనిచేసే కార్మికుల స్థితిగతుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ ఏర్పాటు చేసే సమయంలో భూములు సేకరించి భూములు ఇచ్చిన వారి కుటుంబంలో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ప్యాక్టరీ ప్రారంభించి న తర్వాత ఇతర రాష్ట్రాలవారికి ప్రాధాన్యనిస్తూ స్థానికులకు మొండిచేయి చూపిస్తున్నారన్నారు. అలాగే ఇక్కడ పనిచేసే ఉద్యోగులకు ప్రమాద బీమా కల్పించలేదని, వారి శ్రమను దోచు కుంటూ వేతనాలు పెంచడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. అలాగే పనిచేసే కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలుచేయాలని, ఈ మేరకు ప్రభుత్వం తక్షణమే కలుగ చేసుకుని స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు 8 గంటల పనిదినాన్ని కొనసాగించాలని లేనిపక్షంలో కార్మికులతో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివయ్యకు తీవ్ర గాయాలు.

తంబళ్లపల్లె అక్టోబర్ 11 ప్రభాతవార్త ః



పెద్దమండెం మండలం మందలవారిపల్లెకు చెందిన పెద్దేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ శివయ్య నాయుడు(52) దివాకర్(36) లు ద్విచక్ర వాహనంలో తంబళ్లపల్లెకు వస్తుండగా ఎగువ బోయిపల్లి వద్ద ప్రమాదానికి గురై ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మెరుగైన చికిత్స కోసం 108 వాహనం లో మదనపల్లి ఏరియా ఆసుపత్రి కు తరలించారు. శివయ్య నాయుడుకు తలకు బలమైన గాయాలు తగిలి పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలించారు.

## శంకర్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని పరిశీలించండి.

తంబళ్లపల్లె అక్టోబర్ 11 ప్రభాతవార్త ః



నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేరును పరిశీలించాలని తంబళ్లపల్లె నియోజకవర్గ నాయకులు అమరావతి మంగళగిరి టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లాశ్రీనివాస్ యాదవ్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు తంబళ్లపల్లె నియోజకవర్గం లో అభివృద్ధి పనులు పై దృష్టి సారించాలని సూచించారు. అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అభ్యర్థి ఎంపిక విషయం అధిష్టాన వర్గం చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జీలు రెడ్డి కోట బిఎంఆర్, కాలా నారాయణ, వెంకట్ రెడ్డి, ఆరు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## గాలివీడులో కుండపోత వర్షం

- జిల్లాలో అత్యధికంగా 108.4 మిమీ వర్షపాతం నమోదు

గాలివీడు, అక్టోబర్ 11(ప్రభాతవార్త):



వరుణుడు ఉగ్రరూపంతో గాలివీడులో కుండపోత వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి ఏకధాటిగా కురిసిన వర్షానికి 108.4 మిమీ వర్షపాతం నమోదైనట్లు ఏఎస్ఓ శ్రీదుర్గ తెలిపారు. భారీ వర్షం కారణంగా చెరువులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఎగువ ప్రాంతం నుండి వస్తున్న ప్రవాహంతో వెలిగల్లు జలాశయంలో నీరు భారీగా వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 4.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.027 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు డీఈ శిరీష్ కుమార్ తెలిపారు. మండలంలో కురిసిన వర్షానికి గోరాన్‌చెరువు నుండి వడిశలంకపల్లి వద్ద వంక ప్రవాహం పెరగడంతో పెద్దచెరువులో 40 శాతం నీరు వచ్చి చేరింది. ఎల్లంపల్లి కుషావతి రిజర్వాయర్ నుండి నడింపల్లి మీదుగా వస్తున్న ప్రవాహంతో చిన్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇంకా గ్రామాల్లోని చెరువులు, కుంటలు, వాగులు జలకళను సంతరించుకున్నాయి.

## శాంతి, న్యాయం, సమానత్వం కోసం పోరాడాలి

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 11 ప్రభాత వార్త:



జమా అతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ రఫీఖ్. ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ అధ్వర్యంలో స్థానిక ఖూబా మస్జిద్ వీధిలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ప్రాంతీయ మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అన్ని మతాల వారిని కలుపుకొని ఎంపిజే లక్ష్యాన్ని సాధించాలన్నారు. శాంతి, సమానత్వం, న్యాయం వేదాల నుండి లభించిన, ఖురాన్ నుండి లభించిన, బైబిల్ నుండి లభించినా స్వీకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం దేశ,రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు, అందులో ముఖ్యమైనవి సామాజిక, న్యాయ, ఆర్థిక, రాజకీయ, నియంతృత్వ, మతతత్వ, ఫాసిస్టు ధోరణుల వల్ల సమాజం అల్లకల్లోలం అవుతోందని, ఇందులో రాజ్యాంగ సంస్థలు కూడా రాజకీయ చదరంగంలో భాగస్వాములవ్వడం కడు శోచనీయమైన విషయమన్నారు. దీని ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే నియంతృత్వ ధోరణి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇలాంటి తరుణంలో ప్రజల జీవన రంగాలన్నింటా సకారాత్మక మార్పు తీసుకోరావడం కోసం చైతన్యవంతులైన ప్రజలతో, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల సహాయ, సహకారాలతో సమాజంలో శాంతి, న్యాయస్థాపన ద్వారా మార్పు తీసుకుని వచ్చి ఒక సుందర సమాజం కోసం మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ షేక్ అబ్దుల్ ఖదీర్, ఎంపీజే రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అబ్దు స్సుబహాన్, ముఖ్య అతిథులుగా ఎంపిజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం బాషa, విశిష్ట అతిథిగా ఏపీసీఆర్ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ ప్రసంగించగా, ఎంపిజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల పరిస్థితి చూస్తే బాధేస్తుంది : మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి

మైదుకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:





మైదుకూరు పట్టణ వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతు ఎదుర్కొంటున్న పరిస్థితి చూస్తే బాదేస్తుందని రైతుకు ఇన్ని కష్టాలు వస్తే ప్రభుత్వం ఎందుకు ఆదుకోలేదో అర్థం కావడంలేదని వ్యవసాయ ఉల్లి రైతుల కష్టాలను తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఎంపీ అవినాష్ రెడ్డి వైసీపీ నాయకులు కడప కలెక్టర్‌ను కలిసి వ్యవసాయ రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను రిప్రజెంటేషన్ రూపం లో ఫోటోలతో సహా వివరించాము. ఉల్లి పంట ఎకరాకు రైతులు 80 వేల నుండి లక్ష రూపాయల పెట్టుబడి పెట్టి అప్పు చేసి పైరును కొందరు వ్యవసాయ భూమిలో వదిలేసుకుంటూ మరికొందరు పారబోసుకుంటున్నారు. ఈ పరిస్థితి చూస్తే ఎంతో బాధేస్తుంది.రైతులకు అండగా ఉంటాం అవసరమైతే ప్రభుత్వంతో పోరాటానికి సిద్ధం అన్న సంఘటన గురించి.మార్కెట్ కమిటీ చైర్మన్ స్టేట్మెంట్ ఇస్తూ రైతులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడామని వ్యాఖ్యానించడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం అధికారులు మార్కెట్ యాడ్‌లో కొనుగోలు చేస్తామని బోర్డు వేసుకున్నారా లేదా చెప్పాలి. కలెక్టర్‌ని 1200 రూపా యలతో ఎందుకు కొనుగోలు చేయలేదని ప్రశ్నిస్తే సమాధానమే లేదు కర్నూలు జిల్లా రైతులకు హె క్టారుకు 50 వేల రూపాయల ఇస్తున్నప్పుడు కడప జిల్లా రైతులు ప్రభుత్వానికి కనబడలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం జీవో జారీ చేస్తే రాష్ట్రంలోని ఉల్లి రైతులందరికీ వర్తించాలి కడప జిల్లా రైతులను పక్షపాతంగా ఎందుకు చూస్తున్నారు.

అంతేకాకుండా పొట్టి శ్రీరాములు సర్కిల్లో వర్షపు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్న తీరును కూటమి ప్ర భుత్వాన్ని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి అధిక వర్షంతో పైనుండి వచ్చిన వర్షపు నీరును అలుగు వంక ఆక్రమణ వలన మూడు రోజులపాటు రోడ్డుపై ప్రవహించి ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై ప్రశ్నించారు. మున్సిపాలిటీ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రజల సమస్యలపై ఎందుకు స్పందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇలాంటివి పునరావృతం కాకుండా మున్సిపాలిటీలో చర్యలు తీసుకోవాలని అధికారుల ఉద్దేశించి మాట్లాడారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పార్టీ కోటి సంతకాల పోస్టర్ విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు అనంతరం మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ 45 రోజుల ప్రజా ఉద్యమం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు పేరుతో ప్రభుత్వం భారీ కుట్ర విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేయటమేనా సుపరిపాలన అంటే పిపిపి పేరుతో తమ నాయకులకు మెడికల్ కాలేజీలను కట్టపెట్టాలని రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తుంటే వైయస్సార్ సిపి నేతలు చూస్తూ ఊరుకోరు విద్యా, వైద్యం రెండు కళ్ళుగా గత ప్రభుత్వ హయాంలో పాలన సాగింది. కూటమి నాయకులు చేసే కుటిల రాజకీయాలను ప్రజలోకి తీసుకెళ్లి కోటి సంతకాలను గవర్నర్ కు అందజేసి వివరిస్తామని తెలియజేశారు.

## జుట్టు సమస్యలకు కాకర



**కాకరతో చేసిన వంటకాలు తినాలంటే అబ్బా.. చేదు అనుకోకుండా ఉండలేం. అయితే కాకరకాయ వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్న విషయం తెలిసిందే. కాకర వల్ల కేవలం ఆరోగ్యానికే కాదు..**

మన కురుల అందానికీ ఎంతో మేలు జరుగుతుంది. కాకర రసం తరచూ పట్టించడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయార వుతాయి. అలాగే దీనిలో ఉండే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయారవు తాయి. అలాగే దీనిలో ఉండే యాంటీమైక్రోబియల్ గుణాల వల్ల చుండ్రు, తలలో వచ్చే ఇతర ఇన్ఫెక్షన్లు దరి చేరకుండా ఉంటాయి. ఈ ప్రయోజనాలను పొందాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**జుట్టు రాలే సమస్యకు...** ఈ రోజుల్లోనఎంతోమంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం. ఈ క్రమంలో కాకర రసాన్ని ఉపయోగిస్తే ఈ సమస్య నుంచి బయటపడచ్చు. దీనికోసం అరకప్పుకాకర రసాన్ని తీసుకొని దానిలో చెంచా కొబ్బరి నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి పట్టించాలి. మాడుకు కూడా రాసి ఐదు నుంచి పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత ముప్పై నుంచి నలభై నిమిషాల పాటు ఆరనివ్వాలి. అనంతరం గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు అప్లై చేసుకోవడం ద్వారా జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుంది.

**చివర్లు చిట్లితే...** మన ఉపయోగించే హెయిర్‌కేర్ ఉత్పత్తుల్లోని రసాయనాలు, బయట కాలుష్యం ప్రభావం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం సాధారణ సమస్యగా మారిపోయింది. దీనిపై మనం తలస్నానం చేసే విధానం కూడా ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి సరిపడినంత కాకరకాయ రసాన్ని తీసుకొని కురులకు పట్టించాలి. 40 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చొప్పున చేస్తే.. మూడు వారాల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.

**చుండ్రు తగ్గించడానికి ....** కురుల విషయంలో తగినంత శ్రద్ధ వహించక పోవడం, పోషకాహారం తీసుకోక పోవడం, కాలుష్యం తదితర కారణాల వల్ల చుండ్రు సమస్య ఎదురవుతుంది. దీనికోసం కొద్దిగా జీలకర్ర తీసుకొని మెత్తటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని కాకర రసంలో కలిపి దాన్ని మాడుకు అప్లై చేసుకోవాలి. కొంతసేపు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు నుంచి మూడుసార్లు చేయడం ద్వారా చుండ్రు సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

**తెల్లజుట్టు సమస్యకు...** వివిధ కారణాల వల్ల కొంతమందిలో కుదుళ్ల వద్ద మెలనిన్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఫలితంగా చిన్నవయసులోనే జుట్టు తెల్లగా మారిపోతుంది. ఇలాంటి వారు తెల్ల వెంట్రుకలు కనపడకుండా చేయడానికి హెయిర్‌డైని వేసుకుంటూ ఉంటారు. వీటిలోని రసాయనాల వల్ల జుట్టు పాడయ్యే అవకాశం ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే కాకరను ఉపయోగించడం మంచిది. దీనికోసం సరిపడినంత కాకర రసాన్ని తీసుకొని దాన్ని వెంట్రుకల కుదుళ్ల నుంచి చివరి దాకా పట్టించి గంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజులపాటు చేయడం వల్ల తెల్లజుట్టు తగ్గుముఖం పడుతుంది.

**పాడిబారిన జుట్టుకు..** కాకర రసం, పెరుగు అరకప్పు చొప్పున తీసుకోవాలి. వీటికి రెండు చెంచాల నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కొంత భాగాన్ని మాడుకు పట్టించి కాసేపు మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. మిగిలిన భాగాన్ని వెంట్రుకలకు మొత్తం పట్టించి ముప్పై నిమిషాల పాటు అరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.



# అన్నమాచార్య యూనివర్సిటీలో అంతర్జాతీయ సదస్సు



అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరిస్తున్న చొప్పా గంగిరెడ్డి

**రాజంపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 7వ అంతర్జాతీయ సదస్సును డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ అండ్ అప్లికేషన్స్ ప్రతిష్ఠాత్మకంగా డిసెంబర్ 23,24 తేదీల లో నిర్వహించనున్నారు. ఈ సదస్సు ప్రసిద్ధ స్ప్రింగర్ ప్రచురణ మాధ్యమం సహకారంతో నిర్వహించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఈ మేరకు సదస్సు బ్రోచర్ను అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డా. సి. గంగి రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఇ. సాయిబాబారెడ్డి, వైస్ చైర్మన్ సి.యల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ, డిప్యూటీ డైరెక్టర్ అడ్మిషన్స్ డా. బి. జయరామి రెడ్డి, ప్రోగ్రామ్ చైర్ డా. జె. చిన్న బాబు, కన్వీనర్ డా. సిహెచ్. నాగరాజు, పబ్లికేషన్ చైర్స్ డా. ఎస్. ఫహీముద్దీన్, డా. సి.వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. షేక్ కరీముల్లా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ సి. గంగిరెడ్డి మాట్లాడుతూ అన్నమాచార్య విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ప్రపంచస్థాయి జ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తోందన్నారు. నేటి యుగం పూర్తిగా డేటా ఆధారంగా ముందుకు సాగుతోందనీ, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి రంగాలు మన భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక సాంకేతిక విభాగాలుగా మారినట్లు పేర్కొన్నారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు, పరిశోధకులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులతో ఆలోచనల మార్పిడి జరిపి, కొత్త ఆవిష్కరణలకు నాంది పలికే అవకాశం ఉందన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం పరిశోధన, ఆవిష్కరణ, అంతర్జాతీయ సహకారాల దిశగా ముందడుగు వేస్తూ, విద్యార్థుల్లో సాంకేతిక నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంలో విశిష్టమైన పాత్ర పోషిస్తోందనీ, ఇలాంటి సదస్సులు భవిష్యత్ ఇంజినీర్లకు కొత్త దిశ చూపుతాయన్నారు.

## భారీ వర్షాలకు నేలమట్టమైన వరి పంటలు



**సిద్ధవటం అక్టోబర్ 11 ప్రభాతవార్త**

భారీ వర్షాలతో చేతికొచ్చిన వరి పంటలు నీటిపాలై రైతన్న కుటుంబాలు లబోదిబో మంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ చూపి దెబ్బతిన్న వరి పంట పొలాలకు పరిహారం అందించి రైతు కుటుంబాలను ప్రభుత్వము ఆదుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు. మండలంలోని లింగంపల్లి, గ్రామంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి కోతకు వచ్చిన వరి పంటలు నేలమట్టం కావడంతో రైతన్న కంట నీరు పెట్టుకున్నారు పంటల పెట్టుబడుల కోసం అప్పులు చేసి వరి పంటలు వేశామని అధిక వర్షానికి పూర్తిగా వరి పంటలు నేలకొరిగి పోయాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి రైతుల కుటుంబాలను ఆదుకోవాలని రైతులు తెలిపారు. దెబ్బతిన్న వరి పంటలపై ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా కూటమి ప్రభుత్వం అండగా ఉండి నష్ట పరిహారం కోసం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ తెలిపారు. దెబ్బతిన్న వరి పంటలను అగ్రికల్చర్ రమేష్ రెడ్డి,ఏఈఓ ప్రభాకర్ రెడ్డి వరి పంటలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో రమేష్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల కారణంగా లింగంపల్లి, కడపాయపల్లె, టక్కోలి మాచుపల్లి ఎస్. రాజంపేట, వంతాటిపల్లి గ్రామాల్లో శుక్రవారం రాత్రి కురిసిన భారీవర్షాలకు250 ఎకరాల పైబడి వరి పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఇది పదవి కాదు భాధ్యత



బాధ్యతలు అందుకుంటున్న డాక్టర్ వేణు గోపాల్.

**చిట్వేలి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

మరింతగా సేవ చేయడానికి, రక్తదాన స్ఫూర్తి ని మారు మూల గ్రామాల్లో సైతం వ్యాప్తి చెందడానికి అవిశ్రాంత కృషి చేస్తానని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గ్రామవాసి దొండ్లవాగు డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. శనివారం బాధ్యతలు స్వీకరించిన తాను మాట్లాడుతూ కళాశాలల్లోని యువతలో స్ఫూర్తి ని రేకెత్తిస్తూ, అన్నమయ్య జిల్లాను రక్తదాతల నిలయంగా మార్చడానికి కృషి చేస్తానన్నారు.రక్తదానం చేస్తే ఒక ప్రాణాన్ని కాపాడినట్లు మాత్రమే కాదు ఒక కుటుంబాన్ని రోడ్డున పడకుండా కాపాడి, వారింట్లో నవ్వుల పువ్వులు పూయించడమని అందరూ గ్రహించాలని తెలిపారు. వ్యక్తి గతంగా ఇప్పటికి 111 పర్యాయాలు రక్తదానం చేశాను. ఇది ఒక సంఖ్య మాత్రమే, నా ప్రయాణం మరింత ముందుకు సాగుతుందని అందుకు కుటుంబ సభ్యులు అందిస్తున్న సహకారంతోపాటు, మిత్రులు, యువత తోడ్పడాలన్నారు.

## మిట్టబిడికి కాలనీ వద్ద రోడ్డు ప్రమాదం..

**సుండుపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మాచి రెడ్డి గారిపల్లి పంచాయతీ మిట్టబిడికి కాలని దగ్గర శనివారం మధ్యాహ్నం ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నాగేశ్వర నాయక్ గొర్లును దారి మళ్లించే ప్రయత్నంలో గొర్ల ట్రాక్టర్ కు అడ్డు రావడంతో వెనక వైపు నుంచి వచ్చిన ఇసుక ట్రాక్టర్ అతన్ని ఢీకొట్టింది. నాగేశ్వర నాయక్ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేశారు.

## జూదరుల అరెస్ట్ - 4300 స్వాధీనం..

**సుండుపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ర్యాచవాండ్లపల్లి సమీపంలో మామిడి తోటలో జూదం ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తన సిబ్బందితో దాడి చేశారు. అక్కడ జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 4300/ లు నగదు రెండు బైకులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమం

**పెండ్లిమర్రి, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

భారత ప్రభుత్వం 2025-26 సంవత్సర యూనియన్ బడ్జెట్లో భాగంగా దేశవ్యాప్తంగా 100 ఆశావహ వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమం ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన కింద 2025-26 నుంచి 6 సంవత్సరాల పాటు అమలు చేయబడుతోంది. ఏపీ ప్రభుత్వం శ్రీ సత్యసాయి, అనంతపురం, అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య జిల్లాలు ఎంపికయ్యాయి. ఈ పథకాన్ని ప్రధాని అక్టోబరు 11, 2025న ప్రారంభించారు. ఈ పథకం కింద రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ ఉత్పాధకత మెరుగుదల, విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రోత్సాహం, మార్కెట్ లింకేజీల బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యాలు. ఈ కార్యక్రమానికి డీసీవో వెంకట సుబ్బయ్య, డీఎల్సీవో గోపీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి, డీపీడీఎం ఎం.ప్రసాద్, పీఏసీఎస్ సీఈవో సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పప్పు ధాన్య మిషన్పై అవగాహన కార్యక్రమం



**రామసముద్రం అక్టోబర్ 11 ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం వ్య వసాయ రంగాన్ని మెరుగు పరచడానికి ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకం ప్రవేశపెట్టినట్లు సీ నియర్ అసిస్టెంట్ అమర నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శ నివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11 మంత్రి త్వ శాఖల 36 పథకాలను కలిపి 100 వ్యవసాయ జిల్లాలలో వ్యవసాయ ఉ త్పాదకతను పెంచడం, పంటల వైవిధ్యతను ప్రోత్స హించడం, పంటకోత అ నంతర నిల్వను మెరుగుపరచడం, నీటిపారుదల మౌలిక సదుపాయాలను బ లోపేతం చేయడం, మరియు రైతులకు రుణాలను అందుబాటులో ఉంచడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. కేంద్ర బడ్జెట్ 2025-26లో ప్రకటించిన ఈ పథకం, ఆరు సంవత్సరాల పాటు అమలు చేయబడుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం 24,000 కోట్ల వ్యయంతో పథకం అమలు కానున్నట్లు తెలి పారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం. పంటల వైవిధ్యతను ప్రోత్స హించడం. పంచాయతీ మరియు బ్లాక్ స్థాయిలో పంటకోత తర్వాత నిల్వ సౌ కర్యాలను మెరుగుపరచడం. నీటిపారుదల మౌలిక సదుపాయాలను మె రుగుపరచడం. రైతులకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక రుణాలను అందు బాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసము ద్రం సిఇఓ చంద్రశేఖర్, స్టాఫ్ అసిస్టెంట్ చంద్రహాసన్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అభిషేక పూజా కార్యక్రమాలు

**గోపవరం అక్టోబర్ 11, ప్రభాతవార్త.**



అంగరంగ వైభవంగా శనివారం అభిషేక పూజా కార్యక్రమాలు కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు అశ్వయుజ మాసం ప్రారంభంతో మూడవ శనివారం సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,వచ్చిన భక్తులు మాట్లాడుతు స్వామి వారిని దర్శించుకోవడం వలన మాకు ఉన్న అనారోగ్య సమస్యలు, చీడ, పీడ,నవగ్రహ దోషాలు ఏలినాటి శని దోషం తొలగిపోయి అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతూ ఉన్నాయి తెలియజేశారు,తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు స్వామివారి తాంబూలం అందిచి అన్నదాన కా ర్యక్రమంలో నిర్వహించారు అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు వల్లేర వారి పల్లె గ్రామానికి చెందిన మండల.రాదయ్య ధర్మపత్ని నాగవేణి,కడప RTC DM గోవర్ధన్ రెడ్డి, స్వామి వారిని దర్శించుకున్నారు,ఈ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ లాభాల గురించి సూచనలు



**మైదుకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన (పిఎండిడికెవై) మరియు జాతీయ పప్పు దినుసుల మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. లైవ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసిన తర్వాత మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మాట్లాడుతూ పురుగు మందులు వాడకం వలన భూమి సారవంతం తగ్గిపోయి వాటి అవశేషాలు మనుషులలో దుష్ప్రభావాలను చూపిస్తాయని వాటి వాడడం తగ్గించి పకృతి వ్యవసాయ పద్ధతిని అమలు చేయాలని సూచించారు. డాక్టర్ ఎం. బాలకృష్ణ సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో జీవామృతం, ఘన జీవామృతం, నీమాస్త్రం, బీజామృతం, దశపర్ణి, కషాయం మొదలగు వాటిని అలాగే అజో స్పైరిలమ్, ట్రైకోడెర్మా, సుడోమోస్, మొదలగు జీవ శిలీంద్రాలు ఉపయోగించి రైతులు పంట ఉత్పత్తుల దిగుబడి పెంచుకుని అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. కెవికె వనిపెంట శాస్త్రవేత్తల డాక్టర్ విజయనిర్మల, డాక్టర్ బి.ఎస్ కాంతిశ్రీ, రైతులతో ముఖానికి నిర్వహించారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ మన భారత దేశంలో ఉత్పత్తి చేసిన వస్తువులనే వాడి మన స్వదేశీ పారిశ్రామికవేతలను ప్రోత్సహించాలని ఇతర దేశాల నుండి దిగుమతులు చేసుకోకూడదన్నారు.ఆదర్శ రైతు గోవర్ధన్ రెడ్డి వ్యవసాయం, పోరుమామిళ్ల వారు తన వ్యవసాయ భూమిలో వివిధ వ్యవసాయ మరియు ఉద్యాన పంటలను పకృతి వ్యవసాయ పద్ధతులను వాడి చీడపీడల నిర్మూలన పంటలకు పోషకాలను అందజేస్తున్నామని తమ అనుభవాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రదీప్, ప్రతాపరెడ్డి, బాల నరసింహారెడ్డి, పెద్ద ఎత్తున రైతులు వివిధ గ్రామాల నుండి విచ్చేసి విజయవంతం చేశారు.

## హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాలి..



**చాపాడు. అక్టోబర్ 11. ప్రభాతవార్త:**

సమాజంలో వ్యక్తి నిర్మాణం జరిపిన ఆర్ఎస్ఎస్ సంస్థను ముందుకు నడిపించాలని అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థాన చైర్మెన్ పెరుగు వీరనారాయణ యాదవ్ తెలిపారు. శనివారం వీరభద్ర స్వామి దేవస్థానం ఆవరణము నందు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విజయదశమి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 100 సంవత్సరాలుగా 81 వేల శాఖల ద్వారా లక్షలాది మందిని దేశభక్తి, క్రమశిక్షణ గల వ్యక్తులుగా తీర్చిదిద్దిన సంస్థఅని తెలిపారు. అదేవిధంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అంటే రెడీ సెల్ఫ్ సర్వీస్ అన్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడిగా వేమకుమార్

**వేంపల్లె: అక్టోబర్ 11 (ప్రభాత వార్త):**



వేంపల్లె టిటిడి పట్టణ అధ్యక్షుడిగా నామా వేమకుమార్ను టిడిపి అధిష్టానం ఏకగ్రీవంగా నియమించింది. స్థానిక పట్టణంలోని సంఘం వీధికి చెందిన నామా వేమకుమార్ గత ఎన్నికల్లో టిడిపి పార్టీ కోసం కష్టపడి పని చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్ని కార్యకర్తలను ప్రోత్సాహించడం జరిగింది. టిడిపి అధిష్టానం ఇటివల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో నామా వేమకుమార్ ను వేంపల్లె పట్టణ అధ్యక్షుడిగా నియామకం చేస్తూ టిడిపి పార్టీ అధిష్టానం నుండి ఆదేశాలు వచ్చాయి. తనపై నమ్మకం ఉంచి టిడిపి అధిష్టానం ఇచ్చిన పదవికి వన్నే తెస్తానని పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కి, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. ప్రతి టిడిపి కార్యకర్త పార్టీ అదేశించిన కార్యక్రమాల్లో పాల్గొన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు.

## రోడ్డు నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలి

**వేంపల్లి: అక్టోబర్ 11 (ప్రభాత వార్త):**



వేంపల్లి పట్టణంలోని రోడ్డు విస్తరణ పనులు ఎక్కడ ఆగిన పనులు అక్కడే ఆగిపోయాయని ఆమ్ ఆద్మీ పార్టీ కడప జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, కడప జిల్లా ఉపాధ్యక్షులు దాదాపీర్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ సమయంలో మూడు నెలల ఎన్నికల ముందు మొదలు పెట్టిన పనులు పూర్తి చేయకుండానే వైసిపి ప్రభుత్వం పోగా ఇప్పుడు ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం రోడ్డు పనులను మొదలు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారు అంటూ రాహంతుల్లా ఆరోపించారు. 7,8 నెలల ముందే కూటమి ప్రభుత్వం ఏడు కోట్ల రూపాయలు రోడ్డు పనుల కోసం కేటాయించిందని కూటమి నాయకులు గొప్పలు చెప్పుకోగా ఈనాటికీ ఆ యొక్క ఏడు కోట్ల నిధులను ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియని పరిస్థితి, మరోవైపు వాహనాలల్లో వెళ్లే ప్రయాణికులు భూలోకంలోనే యామాలోకం కనిపిస్తుంది అన్నారు. ఇకనైనా ప్రజలు ఎదురుకుంటున్న ఇబ్బందులు దుష్టిలో పెట్టుకొని రోడ్డు పనులను వేగవంతం చేసే చర్యలు తీసుకోవాలని వేంపల్లి ప్రజల తరుపున ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున టీడీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్ మండల సభ్యులు పీరు బాషా, ఖదీర్ తదితరులు పాలొగొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు

**వేంపల్లె: అక్టోబర్ 11 (ప్రభాత వార్త):**

వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. శనివారం స్థానిక పట్టణంలోని కడప రోడ్డు, తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. మద్యం సేవించి నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీనాథ్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు



**తొండూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

అంతర్జాతీయ బాలికల దినోత్సవంను తొండూరు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడి ఎస్ సూపర్వైజర్ రవణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య పాల్గొని విద్యార్థులకు బాలికల హక్కులు, సాధికారత మరియు సమాజంలో బాలికల పాత్రపై వివరంగా వివరించారు. బాలికలు సురక్షితంగా, ఆరోగ్యంగా, సమాన అవకాశాలతో అభ్యసించగలిగే విధంగా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ లక్ష్యంగా అని పేర్కొన్నారు. రవణమ్మ సూపర్వైజర్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు బాలికల సాధికారత, మహిళల సమానత్వ హక్కులు, విద్యలో మరింత ఆకర్షణ కల్పించడంలో, సమాజంలో స్త్రీలకు గౌరవం మరియు అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి" అని పేర్కొన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య మాట్లాడుతూ, ప్రతి బాలికకు సమాన అవకాశాలు ఉండాలి. ప్రతి బాలిక సురక్షితంగా, ఆరోగ్యంగా, బలమైన వ్యక్తిత్వంతో ఎదగడం అత్యంత అవసరం. ఇలాంటి కార్యక్రమాలు బాలికలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి" అని చెప్పారు. కార్యక్రమంలో ఐసిడి ఎస్ సూపర్వైజర్లు మాబున్ని, వసంతకుమారి, ఎఎన్ఎమ్ నాగేశ్వరి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు సుజాత, తేజలు పాల్గొన్నారు. విద్యార్థులు, గేయాలు, కవితలు, డ్యాన్స్, డ్రామా వంటి కార్యక్రమాల ద్వారా సందేశాలను వ్యక్తం చేశారు.

## కుశావతి నదిపై వంతెన నిర్మాణం చేపట్టారా..?



**పెద్దమండెం అక్టోబర్ 11 ప్రభాతవార్త**

గత 20 సంవత్సరాలుగా పెద్దమండెం కృష్ణావతి నదిపై వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని ఎన్నో మార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అధికారులపై ప్రభుత్వాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు కొద్దిపాటి వర్షం కురవడంతో నీరు బ్రిడ్జిపై ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది గతంలో అధిక వర్షాలు పడి పుష్పవతి నది ప్రవాహం పొంగి పొరడంతో వాహనాలు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే అందులో చాలా మంది మృత్యువాత కూడా పడ్డారు. అప్పటి ప్రభుత్వాలు నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని హామీలు ఇచ్చారు. అయినా వంతెన నిర్మాణం చేపట్టకపోవడంతో మదనపల్లి గుర్రంకొండ గాలివీడు వెళ్లాలంటే వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి నీటి ప్రవాహం అధికం కావడంతో శనివారం రోజంతా బస్సులు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్టీసీ అధికారులు మాత్రం ఇదే అదునుగా ద్విచక్ర వాహనాలు ఆటోలు ట్రాక్టర్లు నది దాటుతున్న ఆర్టీసీ బస్సులు మాత్రం దాటకోకపోవడంతో ప్రజలు రోజంతా చాలా ఇబ్బందులు పడి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడం జరిగిందన్నారు. ఇకనైనా అధికారులు ఆర్టీసీ యాజమాన్యం ఇలాంటి చిన్న చిన్న పొరపాట్లను చేయకుండా సరిదిద్దుకోవాలని ప్రజలు కు ఇబ్బందులు రానీయకుండా చూడాలని కోరుతున్నారు.

## త్రిబుల్ గోల్డ్ మెడలిస్ట్కి సత్కారం

**పులివెందుల,అక్టోబర్ 11, ప్రభాతవార్త:**



పులివెందుల పట్టణంలోని స్వర్గీయ బొంపెమ్ హరినాథ్, ఉపాధ్యాయురాలు గోటూరు. ఉషారాణిల కుమారుడు బొంపెమ్ ప్రణీత్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్ సి యూ) మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ లో మానవ శాస్త్రం విభాగంలో 3 గోల్డ్ మెడల్లు సాధించి రికార్డు నెలకొల్పిన ప్రణీత్ ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు బృందం పుష్ప గుచ్ఛం, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రణీత్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థి దశ నుండే తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషి చేసి, తల్లిదండ్రులకు, గురువులకు,పుట్టిన ఊరికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సభ్యులు సురేష్, రాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారికి విశేష పూజలు

**బద్వేల్ అర్బన్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధి సిద్ధవటం రోడ్ సుమిత్రానగర్ లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ అంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు వీరేశచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, కుంకుమ అర్చన పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరిగింది, ప్రత్యేక అభిషేక దాతలుగా విజిత కుమారి కుమార్తె హేమ వసంత ముచ్చర్ల సుధాకర రావు ధర్మ పత్ని సుజాతమ్మ, నాగేంద్రనాథ రెడ్డి సతీమణి ఉమా మహేశ్వరి,మాలేపాటి సుధాకర్ సతీమణి సుప్రియ కుటుంబ సభ్యులకు ఆలయ నిర్వహకులు వల్లంకొండు వెంకటరమణ, మేనేజర్ మాడపూరు వెంకటరమణ మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలువురు ఉభయదారులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ప్రసాదాలను అందజేయడం జరిగింది,కోరిన కోరికలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామివారిని పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో తెల్లవారుజామునుండే దర్శించుకుని స్వామి వారికి కాయా కర్పూరం సమర్పించుకుని పలువురు భక్తులు తమ భక్తిని చాటుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో కుప్పం సుధాకర్ ప్రవీణ్ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.



# కలువలతో లాభసాటి వ్యాపారం..



**చాలామంది గృహిణులకు ఒక్కోసారి ఖాళీ సమయాన్ని వృథాచేస్తున్నామనే బాధ ఉంటుంది. అయితే కేరళకు చెందిన విజీ అభి ఖాళీ సమయంలో తన మనసుకు నచ్చిన తోట పని చేస్తోంది. వందల రకాల లిలీలను పెంచుతూ నెలకు రూ.లక్షకు పైగా ఆదాయాన్నీ అందుకుంటుంది. ఎలానో తెలుసుకుందాం...**

ఇంట్లో పని అవ్వగానే ఎప్పుడెవప్పుడు గార్డెన్‌లోకి వెళ్దామా అని ఎదురు చూస్తుంటుంది విజీ. తన గార్డెన్‌లోకి అడుగుపెట్టగానే రకరకాల రంగుల లిలీలు స్వాగతమిస్తాయి. ఫుల్‌టైం గార్డెనర్ కాకముందు ఆమె అకౌంటెంట్‌గా పనిచేసేదట. అయితే పిల్లల ఆలనాపాలన చూసుకోవటం కోసం తన ఉద్యోగాన్ని వదిలేసింది. అయితే సొంతగా ఏదో ఒకటి చేయాలనే తపన తనలో ఉండేది. దాంతో ఎంతో ఇష్టమైన గార్డెనింగ్‌ను ఎంచుకుంది. అందులో బొగైన్ విలియాలూ, ఆర్చిడ్లూ, గులాబీలనూ పెంచేది. అప్పుడు సామాజిక మాధ్యమాల్లో.. ఎంతోమందికి రకరకాల మొక్కలు కొనాలనే ఆసక్తి ఉందని గమనించి, వాటర్ ప్లాంట్స్‌ను పెంచుదామనుకుంది. ఇంటర్‌నెట్‌లో గార్డెనర్స్, ప్లాంటర్స్ సోషల్ మీడియా గ్రూపుల్లో చేరి మొక్కల పెంపకానికి సంబంధించిన మెలకువలు నేర్చుకుంది. అలా ఇంటర్నేషనల్ వాటర్ లిల్లీ అండ్ వాటర్ గార్డెనింగ్ సొసైటీలో చేరి, విదేశాల్లో ఉన్న గార్డెనర్ల సూచనలూ తీసుకునేది. ప్రస్తుతం వంద రకాలకు పైగా వాటర్ లిలీలను తన గార్డెన్‌లో పెంచడమే కాకుండా సొంతగా 'నింఫేయాశ్రీ' అనే కొత్త హైబ్రిడ్ రకాన్నీ ప్రపంచానికి పరిచయం చేసింది. మార్కెట్లో వాటర్ లిలీలకు ఉన్న డిమాండ్‌ను తెలుసుకున్న విజీ, వాటిని ఫేస్‌బుక్ ద్వారా విదేశాలకూ సరఫరా చేసేది. సీజన్లో అయితే నెలకు రూ.లక్షకు పైనే ఆదాయం వస్తోంది. 'ఇంట్లో కూర్చొని, నాకు నచ్చిన పనిచేసుకుంటూ ఆదాయాన్నీ పొందుతున్నా. అంతకంటే కావాల్సిందేముంది' అంటారు విజీ.